# సర్వనీతి

**పారుపూడి విశ్వేశ్వరరావు**

**ఆ** ఆఫీసులో అందరికీ గోపాలరావు గారిని చూస్తే హడల్ ఆయన ఏ టైముకి ఆఫీసుకి వస్తారో ఎవరికీ తెలియదు గానీ, స్టాఫ్ మాత్రం పది గంటలు కొట్టేసరికి రంచనుగా హాజరవుతారు

అటెండరు వీరాస్వామి దగ్గర నుంచీ, హెడ్ క్లర్కు స్వామినాథం వరకూ ఆయనంటే వణికిపోతూ ఉంటారు ఆ రోజు ఆఫీసు వాతావరణం మరీ కామ్‌గా ఉంది కారణం జ్వరమని లీవు పెట్టిన టైపిస్టు రాఘవ ఆఫీసరు గారికి సినిమా హాల్లో కనబడ్డాడు రాఘవ భయంతో వణికి పోతున్నాడు నిజానికి ఆ టైములో ఆయన మాత్రం అక్కడెందు కున్నాడు? కానీ ఆయన్ని అడిగే ధైర్య మెవరికుంది? స్టాఫంతా రాఘవ వంక జాలిగా చూస్తున్నారు అయిదు నిమిషాల్లో లోపల్నుంచి పిలుపు వచ్చింది సరిగ్గా పది నిమిషాల తరువాత ఏడుపు మొహం వేసుకుని బయటి కొచ్చాడు రాఘవ తిన్నగా తన సీటు దగ్గరికి వెళ్ళి ఏదో లెటరు టైపు చేసి లోపలికి వెళ్ళి మళ్ళీ వచ్చి హెడ్‌క్లర్కు చేతికిచ్చాడు ఆ కాగితం చూసిన స్వామినాదం నిశ్చేష్టు డయ్యాడు

ఎంత దారుణం! రాఘవకి మెమో ఇచ్చి అది అతని చేతే టైప్ చేయించాడన్న మాట!

కాసేపట్లో ఈ విషయం అందరికీ తెలిసిపోయింది అందరూ సానుభూతిగా మాట్లాడసాగారు ఇంతలో గోపాలరావు గారు బయటికి రావడంతో అందరూ సైలెంటయి పోయారు ఆయన అందరివైపూ ఓ సారి హెచ్చరికగా చూసి బయటికెళ్ళి పోయారు ఆయన స్కూటరు శబ్దం దూరమవ్వగానే అందరికీ ధైర్య మొచ్చేసింది

'అయినా లీవున్నది ఎందుకంట? మనకి ఇష్టమైనప్పుడు, కావాల్సినప్పుడు వాడుకోవడానికే కదా?'' కోపంగా అన్నాడు ఎకౌంటెంట్ మూర్తి

'రోజు రోజుకీ ఈయన బి పి ఎక్కువై పోతోంది మరి ఆయనగారు సినిమాకెళ్తే తప్పులేదా? గుమాస్తా కొక న్యాయం ఆఫీసరయితే ఒక న్యాయమా'' ఆవేశంగా అరిచాడు స్వామినాథం

'మిమ్మల్నేనండీ! గోపాలరావు గారు ఎక్కడుంటారు?

ఎవరో అపరిచిత స్వరం పిలుపు విని ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు స్వామినాథం– కొంపదీసి ఈయనెవరో తను అన్న మాటలన్నీ వినలేదు కదా! అసలే బాస్ కోసం అంటున్నాడు ఒకవేళ ఫ్రెండేమో?

ఆ ఊహకే అతను బిక్కచచ్చి పోయాడు చుట్టూ చూశాడు అప్పటికే ఎవరికి వారు ఏమీ ఎరగనట్లు సర్దుకున్నారు

ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ముఖాన చిరునవ్వు పులుముకుంటూ అన్నాడు.

'రండి సార్! కూర్చోండి! మీరు సందేహంగా అడిగాడు.

నమస్తే! నా పేరు అనంతరామయ్య నేను హైదరాబాదు నుండి వస్తున్నాను గోపాలరావు నా ఫ్రెండ్ ''

స్వామినాథం గుండెల్లో బండరాయి పడింది. తను అనుకున్నది నిజమైందన్నమాట కొంపదీసి ఈయన తను అన్న మాటలన్నీ బాస్‌కి చెప్పేస్తే! రేపు తనకిచ్చే చార్జిషీట్ తనే టైపు చేసుకోవాలి ఇక చేసేదేమీ లేక దేవుడిమీద భారం వేసి ఆయనతో మాట్లాడ సాగాడు

ఇంతలో గోపాలరావు గారు వచ్చారు రాగానే ఎదురుగా అనంతరామయ్యని చూడగానే ఆశ్చర్య పోయారు

'హల్లో! అనంతం! ఎప్పుడు రావడం' అంతా బావున్నారా?

'ఇప్పుడే సార్! మీ ఫ్రెండని చెప్తే కూర్చోపెట్టాను ఇంతలో మీరొచ్చారు.'

''సర్లే! ఇంటికి వెళ్దాం పదరా! ఇదిగో స్వామినాథం! నేను వెళ్తున్నాను అర్జంటు మేటర్స్ ఏమైనా ఉంటే ఫోన్ చెయ్!' అని అందరివైపూ ఓసారి చూసి బయటికి వెళ్ళిపోయాడు

ఆ చూపుకి అర్థం అందరికీ తెలుసు



నేను వెళ్ళిపోతున్నాను కదాని మీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే ఖబడ్దార్! అన్న హెచ్చరిక అది.

* * * * * *

సాయంత్రం ఫ్రెండ్‌కి హోటల్లో ఘనంగా పార్టీ ఇచ్చాడు గోపాలరావు. మాటల మధ్యలో అనంతరామయ్య అన్నాడు.

ఒరేయ్! నువ్వేమీ అనుకోనంటే నీతో ఓ విషయం చెప్తానురా!

అదేమిట్రా! మనలో మనకి ఈ పర్మిషన్నేమిటీ! చెప్పు!'

'అది కాదురా! నువ్వు మీ ఆఫీసులో మరీ అంత చండశాసనుడిలా' ప్రవర్తించడం ఏమీ బాలేదురా?'' అతని మాట పూర్తవకుండానే మధ్యలో నే అడ్డు పడ్డాడు గోపాలరావు.

'ఏమిట్రా నే లేనప్పుడు ఎవడైనా నీతో ఏమైనా చెప్పాడా''

చెప్పు ఎవరు? తీవ్రంగా అడిగాడు.

'అదిగో అదే వద్దు! నాతో ఎవరూ ఏమీ చెప్పలేదు నేనే గమనించి చెబుతున్నాను. పాపం నీకంటే పదిహేనేళ్ళు పెద్దవాడైన ఆ స్వామినాథం గారిని అలా అమర్యాదగా 'నువ్వు!నువ్వు!' అని సంబోధిస్తే ఆయన హర్టు అవడురా! ఆయనే కాదు. నీ దురుసు ప్రవర్తనకి ఎవరైనా బాధపడతారు. ఆయన స్థానంలో నువ్వున్నా అంతేరా!



'అది కాదురా! ఆయన గుమాస్తా! నేను పై అధికారిని! చనువిస్తే ఇంకేమయినా ఉందా? టాపు లేపేస్తారు! ఇంకా ఏదో అనబోయాడు.

'నువ్వు చెప్పేది కరెక్టే! కాదనను కానీ ఒక్కసారి అయిదేళ్ళ క్రితం నీ పరిస్థితి ఆలోచించుకో అప్పుడు నువ్వు మాత్రం గుమాస్తావి కాదా! ఆఫీసరవ్వగానే నీ పాత జీవితం మర్చిపోయావా?మనుషులకి వారి వ్యక్తిత్వం బట్టి విలువ నివ్వాలిరా!హోదా బట్టి కాదు నేను చెప్పేది అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు

గోపాలరావు ఆలోచనలో పడ్డాడు. నిజమే ఆఫీసరవగానే తను మరీ దురుసుగా ప్రవర్తిస్తున్నాడు గుమాస్తాగా చాలా కాలం బాసిజమ్‌తో అణగద్రొక్కబడిన బాధంతా ఈ రకమైన మనస్తత్వం ఏర్పడ డానికి కారణ మయ్యిందేమో! కాలేజీల్లో జరిగే ర్యాగింగ్‌కీ దీనికీ తేడా ఏముంది ఇంక? వాళ్ళు చేశారని వీళ్ళు, వీళ్ళని చూసి తరవాత వాళ్ళు, ఇంక దీనికి అంత మెప్పుడు? ఎదురుగా ఏమీ మాట్లాడలేని నిస్సహాయంతో వెనకాల ఎంత తిట్టుకుంటున్నారో?

అతనిలో పశ్చాత్తాపం కలిగింది కాసేపటికి నెమ్మదిగా అన్నాడు

–నిజమేరా! అధికారం ఉంది కదానీ ఇన్నాళ్ళూ ఎంత దురహంకారంగా ప్రవర్తించానో తలుచుకుంటే సిగ్గేస్తోంది ఈ రోజు నువ్వు రావడం చాలా మంచిదయింది ఇకపై నా ప్రవర్తన మార్చుకుంటానురా' మనస్ఫూర్తిగా అన్నాడు గోపాలరావు.

* * * * * *

భయం భయంగా బాస్ గదిలోకి



## ప్రపంచ సుందరి

ఈ ఏడాది ప్రపంచ సుందరిగా అమెరికాకు చెందిన జినామేరీ టాలెసన్ ఎన్నికయింది. లండన్‌లో యిటీవల జరిగిన మిస్ వరల్డ్ పోటీలో అమెరికా దక్షిణ కరోలినా రాష్ట్రంలోని స్పార్టన్‌బర్గ్‌కు చెందిన 21 సంవత్సరాల టాలెసన్‌ను 40వ ప్రపంచ సుందరిగా న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. గుర్రపుస్వారీ, తోటపని అంటే ఆసక్తి కనబరిచే టాలెసన్ జార్జియా యూనివర్శిటీలో బ్రాడ్‌కాస్టింగ్ కోర్సు చదువుతోంది.

అడుగు పెట్టాడు స్వామినాథం. అనంత రామయ్య గారు అంతా చెప్పేసి ఉంటారేమో నన్న భయంతో అతని గుండెలు పీచుపీచు మంటున్నాయి.

"కూర్చోండి స్వామినాథం గారూ."

అదిరిపడ్డాడు స్వామినాథం!

తననేనా! పేరు పెట్టి మరీ పిలిచాడంటే తననే అయి ఉంటుంది. కానీ ఇదేమిటి? ఈయన ఆఫీసరుగా వచ్చినప్పటి నుంచీ ఆయన ముఖంలో చిరునవ్వు చూసిన వారెవ్వరూ లేరు. కూర్చుని మాట్లాడిన వాళ్ళు అసలే లేరు. అలాంటిది ఈ రోజు.....

'మిమ్మల్నే నండీ! కూర్చోండి! ఏమిటి విషయం?'

అదీ! మరీ! సార్! ఫైలు! సంతకం... తడబడి పోయాడు.

'అలాగేనండి! అక్కడ పెట్టేసి వెళ్ళండి.' అనడంతో బయటికి వచ్చే-శాడు.

అరగంట తరువాత లోపలికి వెళ్ళిన రాఘవ ఆశ్చర్యంతో మూర్ఛ పోయాడు, ముందు రోజిచ్చిన మెమో విత్‌డ్రా చేసుకుంటున్నానన్న బాస్ మాట వినగానే.

## సర్ప నీతి

రెండు రోజులు గడిచే సరికి ఆఫీసు వాతావరణం పూర్తిగా మారిపోయింది. అక్కౌంటెంటు మూర్తి రెండేళ్ళ క్రితం పెట్టుకున్న హోమ్ లోన్ శాంక్షన్ అయిపోయింది. వీరాస్వామికి బయట అప్పచెప్పిన ప్రతీ పనికీ అదనపు బేటాలు మంజూరయ్యాయి! స్వామినాథం కూతురి పెళ్ళికి లోను గ్రాంటయ్యింది. స్టెనో సరోజకి మూడో నెలకే మెటర్నిటీ లీవు గ్రాంటయి పోయింది.

మారిపోయిన బాస్ ప్రవర్తనకి ఆఫీసులో అందరికీ మతులు పోయాయి. క్రమంగా ఆ ఆశ్చర్యం అలవాటులోకీ, అలవాటు విచ్చలవిడి తనానికీ దారి తీశాయి. రాఘవ ఇప్పుడు శెలవ పెట్ట కుండానే సినిమాలకి వెళ్ళిపోతున్నాడు. వీరాస్వామి అయిపే లేడు. గోపాలరావు మంచితనం ఆ విధంగా ఏటి పాలయ్యింది.

ఒకరోజు ఏవో అర్జంటు కాగితాలు పై ఆఫీసుకి పంపవలసి వచ్చింది. కాలింగ్ బెల్ నొక్కాడు. వీరాస్వామి జాడలేదు. సెక్షనులోకి వచ్చి అక్కడి దృశ్యం చూడగానే అతనికి మతిపోయింది. దూరంగా ఒకే టేబిల్ దగ్గర నలుగురుచేరి క్రికెట్ కామెంటరీ వింటున్నారు. వీరా స్వామి గోడకి జార్లబడి సిగరెట్ కాల్చు కుంటున్నాడు. ఏం చేయాలో అర్థంకాక వెనక్కి తిరిగి తన ఛాంబర్‌లోకి వెళ్ళి పోయాడు. ఇప్పుడు దీనిని ఎలా పరిష్కరించాలో అర్థం కావడం లేదత నికి. అయిదు నిముషాల తరువాత గుమ్మంలో ఏదో అలికిడి అయితే తలెత్తి చూశాడు.

"ఎదురుగా అనంతరామయ్య!" ఆయన్ని చూడగానే గోపాలరావులో ఆవేశం పెరిగింది.

"ఒరేయ్! ఎప్పటికైనా సబార్డినేట్సుని అణిచి ఉంచాలంటే అది తప్పని వాదించావు కదరా! పైగా వాళ్ళతో మంచిగా, స్నేహంగా ఉండాలని బోధిం చావు. ఇప్పుడు చూడరా! మా అటెండరు గాడికి నేనే కాఫీ తెచ్చి పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇదంతా నీ మాటలు వినడం వలనేరా!"

అంతా శాంతంగా విని చిరునవ్వు నవ్వాడు అనంతరామయ్య.

"ఒరేయ్! నీలో ఈ అతిగా రియా క్టవడం అనే లక్షణం ఉంది చూశావూ, అదిరా అన్నిటికీ కారణం! క్రింది ఉద్యోగుల్ని అణిచిపెట్టినా అతిగానే చేశావు, చనువిచ్చినా అతిగానే ఇచ్చావు. వాళ్ళతో మంచిగా, గౌరవంగా ఉండ మన్నాను కానీ ఇలా చనువిచ్చి నెత్తి కెక్కించుకోమని చెప్పలేదే! వాళ్ళు చక్కగా పని చేస్తున్నప్పుడు ఆదరిం చాలి. అదుపు తప్పితే నీ అధికారాన్ని ఉపయోగించి చక్కదిద్దాలి. ఇకనైనా గుర్తుపెట్టుకో!

గోపాలరావు ఆవేశమంతా చల్లారి పోయింది. నెమ్మదిగా ఆలోచించడం మొదలు పెట్టాడు. క్రమంగా సిసలైన అధికారి ఎలా ప్రవర్తించాలో అర్థ మయింది అతనికి. ఇప్పుడతను సక్ర మంగా పనిచేసేవాళ్ళను గౌరవిస్తాడు. దారితప్పితే దండిస్తాడు. అనవసరంగా ఎవరిజోలికీ వెళ్ళడు. కానీ అవసరమైతే బుసకొట్టడం మాత్రం మానడు. ○